
తెలుగు డైలీ డిజిటల్

# సిరి

...People Voice | www.siridaily.com

సోమవారం, ఫిబ్రవరి 17, 2025 | సంపుటి-1 సంచిక-67 పేజీలు -09

The Largest Readers Local Digital



# కష్టపడే తత్వం అశోక్ గౌడ్ సొంతం

## అందరిని కలుపుకొనే స్వభావం గల నాయకుడు

- పార్టీ కోసం కష్టపడే కార్యకర్త
- అందరి సహకారంతో నర్సాపూర్ అభివృద్ధి
- మంచి పనులతోనే రాజకీయ భవిష్యత్తు
- తన రాజకీయ గురువుగా మదన్ రెడ్డి

అందరికీ అందుబాటులో ఉంటూ..ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని ప్రజలకు సహాయం చేసే వారే నిజమైన నాయకుడంటారు.. అభివృద్ధి చేయడమే కాకుండా ఏదైనా సమస్య కోసం తనవద్దకు వచ్చిన బాధితులకు తనవంతు సహాయం చేయడం అతని నైజం.. బలహీనవర్గానికి చెందిన తాను అంచె లంచెలుగా ఎదిగి మున్సిపల్ చైర్మన్‌గా పనిచేశారు.. అటు పార్టీ పరంగా, ఇటు వ్యక్తిగతంగా ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్న నేతగా గుర్తింపు పొందారు నర్సాపూర్ తాజామాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్. సిరి ప్రతినిధి ప్రత్యేక ఇంటర్వ్యూ వివరాలు ఇలావున్నాయి..

- నర్సాపూర్, (సిరి న్యూస్)



వివరాలు 3లో



# తెలంగాణ జాతిపిత కేసీఆర్

**నేడు 71వ జన్మదినం సందర్భంగా సిరి న్యూస్ ప్రత్యేక కథనం**

తెలంగాణ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన రాజకీయవేత్త కల్వకుంట్ల చంద్రశేఖర రావు. కేసీఆర్‌గా సుపరిచితుడైన ఆయనను అభిమానులు తెలంగాణ జాతిపితగా పిలుచుకుంటారు.తెలంగాణ మలిదశ ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించిన కేసీఆర్.. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటులో కీలకంగా వ్యవహరించారు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని ఏర్పాటు చేసి జాతీయ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించి తెలంగాణను సాధించడంలో కీలకభూమిక పోషించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేశారు. తెలంగాణలో అత్యధిక సార్లు (2018 వరకు ఎనిమిదిసార్లు) ఎమ్మెల్యేగా గెలిచిన నాయ కుడిగా కేసీఆర్ రికార్డ్ సృష్టించారు. నేడు కేసీఆర్ 71వ జన్మదినం సందర్భంగా సిరి న్యూస్ ప్రత్యేక కథనం...

2

## భర్తది ఏ కులమైతే భార్యది అదే కులం

5

- ఇది కూడా తెలియకపోతే ఎట్లా?
- బండి సంజయ్‌కు జగ్గారెడ్డి కౌంటర్

## మరోసారి సర్వే

- ప్రజా పాలన కేంద్రాల్లో సమాచారం అందజేయాలి
- సర్వే లో పాల్గొనని వాళ్లు సద్వినియోగం చేసుకోవాలి
- ఈనెల 28 వరకు మరొక అవకాశం కల్పించాం
- మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్

4

## వీడిన మిస్టరీ

ఎట్టకేలకు దశరథ్ మృతదేహం లభ్యం

5

# పుణ్యం కోసం వస్తే రోగాలపాలు!



- ఏడుపాయల్లో చికెన్ సెంటర్ల ఇష్టారాజ్యం
- అపవిత్రమవుతున్న ఆలయ ప్రాంగణం
- పట్టించుకోని దేవాదాయ శాఖ అధికారులు
- రోడ్డు ప్రక్కన చికెన్ వ్యర్థాలు పారవేత
- కల్వర్టుల కింద చికెన్ వ్యర్థాల దుర్వాసన
- భక్తులకు ఇబ్బందిగా మారుతున్న వైనం



తెలంగాణలోనే రెండవ అతిపెద్ద జాతర నిర్వహించే ఏడుపాయల వనదుర్గామాత ఆలయ ప్రాంగణం కలుషితమవుతోంది. దుర్వాసనతో ముక్కుపుటాలు అదురుతున్నాయి.. ఇష్టారీతిగా చికెన్ సెంటర్ల నిర్వాహకులు ఆలయ ప్రాంగణ పవిత్రను దెబ్బతీస్తున్నారు.. లక్షలాది మంది భక్తులు అమ్మవారి దర్శనానికి వస్తే అభద్రతాభావానికి గురవుతున్నారు.. ఇంత జరుగుతున్నా దేవాదాయ శాఖ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు.. ఏడుపాయల్లో కబేలా ఉన్నప్పటికీ చెకెన్ సెంటర్లకు అనుమతి ఎవరిచ్చారన్నది అంతుచిక్కని ప్రశ్న.. భక్తులు పుణ్యం కోసం వస్తే రోగాలు కొనితెచ్చుకునేలా ఉందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

-పాపన్నపేట, (సిరిన్యూస్)

వివరాలు 6లో



## రోడ్డెక్కిన మహిళా లోకం

- డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ
- అడుగడుగునా అడ్డుకున్న పోలీస్ యంత్రాంగం
- మహిళలకు, పోలీసులకు మధ్య తోపులాట
- నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

4




తెలంగాణ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన రాజకీయవేత్త కల్వకుంట్ల చంద్రశేఖర రావు. కేసీఆర్‌గా సుపరిచితుడైన ఆయనను అభిమానులు తెలంగాణ జాతిపితగా పిలుచుకుంటారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించిన కేసీఆర్.. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటులో కీలకంగా వ్యవహరించారు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని ఏర్పాటు చేసి జాతీయ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించి తెలంగాణను సాధించడంలో కీలకభూమిక పోషించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేశారు. తెలంగాణలో అత్యధిక సార్లు (2018 వరకు ఎనిమిదిసార్లు) ఎమ్మెల్యేగా గెలిచిన నాయకుడిగా కేసీఆర్ రికార్డ్ సృష్టించారు. నేడు కేసీఆర్ 71వ జన్మదినం సందర్భంగా సిరి న్యూస్ ప్రత్యేక కథనం...

# తెలంగాణ జాతిపిత కేసీఆర్

**నేడు 71వ జన్మదినం సందర్భంగా సిరి న్యూస్ ప్రత్యేక కథనం**



## కేసీఆర్ రాజకీయ ప్రస్థానం..

1954 ఫిబ్రవరి 17న మెదక్ జిల్లాలోని చింతమడక గ్రామంలో కేసీఆర్ జన్మించారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఏ తెలుగు లిటరేచర్ చదివిన కేసీఆర్.. విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుగ్గా ఉండేవారు. కాంగ్రెస్ పార్టీతో రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన కేసీఆర్.. అనంతరం తెలుగుదేశం పార్టీలో చేరారు. 1983 ఎన్నికల్లో తన గురువైన అనంతుల మదన్ మోహన్ చేతిలో 877 ఓట్ల తేడాతో ఓడిపోయారు. 1985లో తెలుగు దేశం తరపున ఎమ్మెల్యేగా గెలిచిన కేసీఆర్.. తొలిసారి అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఆ తర్వాత ఆయన ప్రతి ఎన్నికలోనూ గెలుస్తూ వచ్చారు. 1985 నుంచి 2004 వరకు ఆయన సిద్ధిపేట నుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంత్రిగా, డిప్యూటీ స్పీకర్‌గా ఆయన వ్యవహరించారు.

## తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా..

2014 ఎన్నికల తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైంది. అదే ఏడాది జూన్ 2న తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేశారు. 2018లో మరోసారి ఆయన ముఖ్యమంత్రి అయ్యారు. ఈ రెండు సందర్భాల్లోనూ ఆయన గజ్వేల్ నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తాను గజ్వేల్‌తోపాటు కామారెడ్డి నుంచి పోటీ చేశారు. కామారెడ్డి నుంచి ఓడిపోవడంతో ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓడిపోయింది.

## ఆమరణ నిరాహార దీక్ష

తెలంగాణ సాధనే ధ్యేయంగా 2009 నవంబర్ 29న కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. సిద్ధిపేటను దీక్ష స్థలిగా ఎంచుకున్నారు. కరీంనగర్ నుంచి సిద్ధిపేట వెళ్తుండగా.. పోలీసులు ఆయన్న అరెస్ట్ చేసి ఖమ్మం తరలించారు. రెండు రోజులపాటు ఖమ్మం జైల్లోనే కేసీఆర్ దీక్ష కొనసాగించారు. దీంతో ఆయన్ను ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ నిమ్స్‌లో చేర్పించారు. అయినా సరే కేసీఆర్ నిరాహార దీక్ష మానలేదు. చివరకు తెలంగాణ ఏర్పాటుకు అనుకూలంగా కేంద్రం ప్రకటన చేయడంతో కేసీఆర్ దీక్ష విరమించారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ నిరాహార దీక్షను పతాక సన్నివేశంగా చెప్పొచ్చు.



## పదవులను సైతం లెక్క చేయలే..

2001లో టీడీపీకి, డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా చేసిన కేసీఆర్.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా.. అదే ఏడాది ఏప్రిల్ 27న తెలంగాణ రాష్ట్ర సమితిని ఏర్పాటు చేశారు. ఉపఎన్నికలో విజయం సాధించడం ద్వారా అసెంబ్లీలో తెలంగాణ గళం వినిపించారు. 2004లో కేసీఆర్ కరీంనగర్ నుంచి లోక్ సభకు ఎన్నికయ్యారు. ఆ ఎన్నికల్లో టీఆర్ఎస్ నుంచి కేసీఆర్, ఆలె నరేంద్ర సహా ఐదుగురు ఎంపీలుగా ఎన్నికయ్యారు. యూపీఏ కూటమిలో టీఆర్ఎస్ చేరడంతో 2004 నుంచి 2006 వరకు కేసీఆర్ కేంద్ర మంత్రిగా పని చేశారు. 2006లో కేంద్ర మంత్రి పదవికి, ఎంపీ పదవికి కేసీఆర్ రాజీనామా చేశారు. ఉపఎన్నికలో కరీంనగర్ నుంచి పోటీ చేసి 2 లక్షలకు పైగా మెజార్టీతో ఘన విజయం సాధించారు. 2008లో టీఆర్ఎస్ నాయకులంతా తమ పదవులకు రాజీనామాలు చేశారు. ఈసారి కూడా కేసీఆర్ కరీంనగర్ నుంచి ఎంపీగా గెలుపొందారు. పదవులకు రాజీనామా చేసి ఉపఎన్నికలకు వెళ్లడాన్ని కేసీఆర్ రాజకీయ అస్త్రంగా వాడుకున్నారు. తద్వారా తెలంగాణ వాదానికి బలం పెంచడంలో ఆయన సక్సెస్ అయ్యారు. 2009లో ఆయన మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా గెలుపొందారు.





అందరికీ అందుబాటులో ఉంటూ.. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని ప్రజలకు సహాయం చేసే వారే నిజమైన నాయకుడంటారు..అభివృద్ధి చేయడమే కాకుండా ఏదైనా సమస్య కోసం తనవద్దకు వచ్చిన బాధితులకు తనవంతు సహాయం చేయడం అతని నైజం..బలహీనవర్గానికి చెందిన తాను అంచెలంచెలుగా ఎదిగి మున్సిపల్ చైర్మన్‌గా పనిచేశారు..అటు " పార్టీ పరంగా, ఇటు వ్యక్తిగతంగా ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్న నేతగా గుర్తింపు పొందారు నర్సాపూర్ తాజామాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్. సిరి ప్రతినిధి ప్రత్యేక ఇంటర్వ్యూ వివరాలు ఇలావున్నాయి..

- నర్సాపూర్, (సిరి న్యూస్)

# కష్టపడే తత్వం అశోక్ గౌడ్ సొంతం

- అందరిని కలుపుకొనే స్వభావం గల నాయకుడు
- పార్టీ కోసం కష్టపడే కార్యకర్త
- అందరి సహకారంతో నర్సాపూర్ అభివృద్ధి
- మంచి పనులతోనే రాజకీయ భవిష్యత్తు
- తన రాజకీయ గురువుగా మదన్ రెడ్డి





**సిరి : మీ భవిష్యత్తు రాజకీయం ఏమిటి?**

భవిష్యత్తు రాజకీయం అంటూ ఏమీ లేదు. పార్టీ పెద్దలు, అధిష్టానం నిర్ణయం ప్రకారం నడుచుకోవాల్సి వస్తుంది. ప్రజల అభిమానం ఉండాలి. పరిస్థితులను బట్టి తన నిర్ణయం ఉంటుంది.

### సిరి : మీ రాజకీయ ప్రస్థానం ఎలా మొదలైంది?

**అశోక్‌గౌడ్ :** తెలుగుదేశం పార్టీలో 20 సంవత్సరాల పాటు ఉన్నాను. ఉమ్మడి మెదక్ జిల్లాలో తెలుగుదేశం పార్టీ నుండి నర్సాపూర్ మండలం అధ్యక్షునిగా పనిచేశాను. తర్వాత మెదక్ జిల్లా టిడిపి యూత్ ప్రెసిడెంట్‌గా రెండు సార్లు ఎన్నుకోబడ్డాను. నర్సాపూర్ నుండి రెండుసార్లు సర్పంచిగా పోటీ చేశాను. తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పుడు చాలా కాలం పార్టీకోసం పనిచేశాను. సీనియర్ నాయకునిగా పార్టీ కార్యక్రమాలకు చురుగ్గా పాల్గొన్నాను. ముక్కుసూటిగా మాట్లాడే తత్వం నా నైజం. నా రాజకీయ గురువు మదన్ రెడ్డి. ఆయన వలన నేను ఇంతటి వాడిని అయ్యాను. టిడిపి ప్రభుత్వం ఉన్నప్పుడు తన వెంట ఉండేవాడిని. ఆయన నన్ను ఎంతో ప్రోత్సాహం చేశారు. నేను ఇంతగా ఎదగడానికి కారణం మదన్ రెడ్డి.

### సిరి: తెలంగాణ ఉద్యమంలో ఎలా పనిచేశారు ?

**అశోక్‌గౌడ్:** తెలంగాణ ఉద్యమం సమయంలో నేను టిడిపి పార్టీలో ఉన్నాను. టిడిపి పార్టీ జిల్లా యూత్ ప్రెసిడెంట్ ఉన్న సమయంలో నర్సాపూర్ పట్టణంలో గౌడగర్జన సభ ఏర్పాటు చేసి ముఖ్యఅతిథిగా కెసిఆర్‌ను ఆహ్వానించాను. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎన్నో కార్యక్రమాలు చేశాను. ఉద్యమంలో పాల్గొన్నాను. తెలంగాణ ఉద్యమం జోరుగా నడుస్తున్న తరుణంలో ఉద్యమానికి ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లాను. నర్సాపూర్ డివిజన్ కోసం 30 రోజుల పాటు నిరాహార దీక్షలు చేశాను..2018లో మార్కెట్ కమిటీ చైర్మన్ గా మా భార్యకు ఇవ్వడం జరిగింది. నర్సాపూర్ మున్సిపాలిటీ అయిన తర్వాత 2020 జనవరి 24న మున్సిపల్ ఎన్నికల్లో నేను ఒకటో వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ గా పోటీ చేసి మున్సిపాలిటీ ఎన్నికల్లో ఏ కౌన్సిలర్ కి రాని అత్యధిక మెజార్టీ నాకు వచ్చింది. మురళి యాదవ్ రాజీనామా అనంతరం 2024 డిసెంబర్ 27 న కౌన్సిలర్లు అందరూ కలిసి నన్ను మున్సిపల్ చైర్ పర్సన్‌గా ఎన్నుకున్నారు. సంవత్సరకాలం పాటు నర్సాపూర్ మున్సిపాలిటీని ఎంతో అభివృద్ధి చేశాను.

### సిరి : మీ పదవిలో సంతృప్తి ఇచ్చిన అంశం ఏంటి ?

అశోక్‌గౌడ్ : నర్సాపూర్ పట్టణంలో సమస్యలు తీర్చడంలో నా వంతు కృషి చేశాననే నమ్మకం నాకు ఉంది. పట్టణంలో ముఖ్యంగా డ్రైనేజీ, నీటి సమస్య, పట్టణ అపరిశుభ్రత వంటి సమస్యలను లేకుండా చేయడం సంతృప్తి ఇచ్చింది.

### సిరి: మీ పదవి కాలంలో నర్సాపూర్ పట్టణానికి చేసిన అభివృద్ధి ఏంటి ?

**అశోక్‌గౌడ్:** నేను మున్సిపల్ చైర్మన్ కాకముందు నర్సాపూర్ పట్టణంలో డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండేది. నేను వచ్చిన తర్వాత డ్రైనేజ్ వ్యవస్థను బాగు చేశాను. మురికి కాలువలు, అండర్ డ్రైనేజీలు, ఇంటిగ్రేటెడ్ మార్కెటింగ్, నీటి సరఫరా, క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టాను. రూ.20 కోట్లతో సి సి రోడ్లు వేశాము. అక్కడక్కడ రోడ్డు మరమ్మత్తులు చేశాము. సొంత నిధులతో నర్సాపూర్ చెరువు పైన ఓపెన్ జిమ్ ఏర్పాటు చేశాం. ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహకారంతో అభివృద్ధి పనులు చేశాం. కోటి రూపాయలతో స్మశానవాటికను, రూ.25 లక్షలతో డి ఆర్ సిసి, రూ.18 లక్షలతో ఎఫ్ జి టి, 8 లక్షలతో పెద్ద కూరమార్కెట్ ను నిర్మించాం. ఇవి ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి.

### సిరి : నిలిచిపోయిన పనులు ఏమి ఉన్నాయి?

**అశోక్‌గౌడ్:** ప్రధానంగా మున్సిపాలిటీ భవనం, రెండు పడక గదుల పనులు నిలిచిపోయాయి. వీటికి కోటి రూపాయలు నిధులు ఇస్తే కాంట్రాక్టర్ 15 రోజులలో సిద్ధం చేసి ఇస్తాను అన్నారు. అంత బడ్జెట్ లేనందున పనులు పెండింగ్ లో ఉన్నాయి. కేంద్ర సహాయంతో 2.0 అమృత్ 13 లక్షల లీటర్లు సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ నిర్మించుటకు శంకుస్థాపన చేశాం. గురుకుల పాఠశాల సమీపంలో ఐదు ఎకరాలలో క్రీడా ప్రాంగణం నిర్మించుటకు, రూ.2.60 లక్షల డిఆర్సి సెంటర్ తడి పొడి చెత్తను వేరు చేసి కార్యక్రమానికి ప్రభుత్వం ముందు ప్రతిపాదనలు పెట్టాము.

### సిరి : ఫుట్ పాత్ ఆక్రమణ వల్ల ఇబ్బందిగా ఉంది కదా ?

**అశోక్‌గౌడ్:** పాదాచారులకు, ప్రయాణీకులకు చాలా ఇబ్బందికరంగా ఉందని మేము చాలాసార్లు ఫుట్ పాత్ అక్రమణ దారులకు వ్యాపారస్తులకు చెప్పాము. రెండు, మూడు రోజులు తీసేస్తారు. తర్వాత మళ్లీ తోపుడు బండ్లు పెడుతారు. చిన్న,చిన్న వ్యాపారాలతో జీవనోపాధి చేసుకుంటున్న కుటుంబాలు ఉన్నాయి. ఈ విషయంలో పకడ్బందీ చర్యలు తీసుకోవాలి.

### సిరి : ప్రభుత్వం నుండి నిధులు సమృద్ధిగా వచ్చాయా ?

**అశోక్‌గౌడ్ :** నిధులు అనుకున్నంతగా రాకపోవడంతో కొన్ని అభివృద్ధి పనులు ఆగి పోయాయి. టియుఎఫ్ఐడిసి నుండి రూ.30 కోట్లు నిధులకు ప్రతిపాదన పెట్టడం జరిగింది. ఆ నిధులు విడుదల అయితే నర్సాపూర్ పట్టణంలో 90 శాతం పనులు పూర్తి అవుతాయి. ఈ నిధుల ద్వారా పెండింగ్ పనులు పూర్తి చేయడమే కాకుండా ఆధునిక పనులకు శ్రీకారం చుట్టడం జరుగుతుంది. ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి. దీనికి ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, మెదక్ కలెక్టర్ సహకారం ఉండాలని నేను కోరుకుంటున్నాను.

### సిరి : మీరు చేయాల్సిన పనులు ఏమైనా ఉన్నాయా? మీ దృష్టికి ఏమి వచ్చాయి?

**అశోక్‌గౌడ్ :** చిల్డ్రన్ పార్క్ అభివృద్ధి, చెరువులలో బోటింగ్ సౌకర్యం, చెరువు సుందరీకరణ, మినీ ట్యాంక్ బండ్, పట్టణంలో రోడ్డు మధ్యలో డివైడర్ పెద్దగా ఏర్పాటు చేసి సుందరీకరణంగా చేయడం లాంటి పనులు పెండింగ్‌లో ఉన్నాయి.




# నేటి నుండి బ్రహ్మోత్సవాలు

**ఐడిఏ బొల్లారం, ఫిబ్రవరి 16 సిరి న్యూస్ :** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ పరిధిలోని భూ సమేత వెంకటేశ్వర స్వామి వారి అష్టాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం నుంచి అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ఒక ప్రకటనలో తెలియజేసింది. 17 సోమవారం నాడు ఉదయం ఐదు గంటలకు మంగళ వాయిద్యం 18 మంగళవారం నాడు స్వామి వారి కళ్యాణం సాయంత్రం నాలుగు గంటలకు శ్రీవారి ఊరేగింపు కార్యక్రమము, 19 బుధవారం నాడు పుష్పయాగం, వసంతోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ పేర్కొంది. శ్రీమాన్ ఆగమ పండిత వేదాంతం రంగనాథచార్య స్వామి వారి శిష్య బృందం మరియు అర్చక స్వామి శ్రీమాన్ అనంతయ్య ఆచార్య స్వామి వారి పర్యవేక్షణలో అత్యంత వైభవముగా జరుపబడునని మూడో రోజులు అన్నదాన కార్యక్రమం భక్తులకు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి ఒక్కరూ పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ తెలిపింది.

# కుల గణన సర్వేలో పాల్గొనని వారి కోసం మళ్లీ అవకాశం

- ఎంపీడీఓ చిన్న రెడ్డి




**చేగుంట ఫిబ్రవరి 16 సిరి న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకముగా నిర్వహించిన గత సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన సర్వేలో తాళం వేసిన ఇండ్లు, ఆసక్తి లేకపోవడం తదితర కారణాల వలన సర్వేలో పాల్గొనని కుటుంబాల వారు మళ్లీ సర్వే కోసం దరఖాస్తులు చేసుకోవాలని మండల ప్రజలను ఎంపీడీఓ చిన్న రెడ్డి ఒక ప్రకటనలో కోరారు.ఈ నెల 28 తేదీ వరకు నమోదు చేసుకోవడం కొరకు ప్రభుత్వం మళ్ళీ అవకాశము కల్పించిందని, కావున సర్వే కాని కుటుంబాలు ఈ అవకాశం వినియోగించుకోనుటకు 28.02.2025 వరకు ఉ. 10.00 గంటల నుండి సా. 5.00 గంటల వరకు ఎంపీడీఓ కార్యాలయములో ప్రజా పాలన సేవా కేంద్రంలో దరఖాస్తులు ఉంచబడినవి. ఈ దరఖాస్తులు తీసుకొని వివరాలు నమోదు చేసి ఇవ్వాలని ఎంపీడీఓ చిన్న రెడ్డి మండల ప్రజలను కోరారు.

# లక్ష్మీనరసింహస్వామికి పట్టు వస్త్రాల సమర్పణ

**చేగుంట, ఫిబ్రవరి 16 సిరి న్యూస్** మెదక్ జిల్లా చేగుంట మండల పరిదిలోని బోనాల కొండాపూర్ గ్రామం ఉన్నా శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి వార్షికోత్సవాల్లో పాల్గొన్న దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, అనంతరం స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానం చేశారు. కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సంఘ సేవకుడు అయిత పరంజ్యోతి, కాషాబోయిన భాస్కర్, సంద్రుగు శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, గోపాల్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, తోట రమేష్, అల్లి అంజిరెడ్డి పాల్గొన్నారు.



# మరోసారి సర్వే

- ప్రజా పాలన కేంద్రాల్లో సమాచారం అందజేయాలి
- సర్వే లో పాల్గొనని వాళ్లు సద్వినియోగం చేసుకోవాలి
- ఈనెల 28 వరకు మరొక అవకాశం కల్పించాం
- మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ రూరల్, ఫిబ్రవరి 16 సిరి న్యూస్:** మెదక్ పట్టణంలో ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 28 వరకు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే లో పాల్గొనని వాళ్లకు మరొక అవకాశం కల్పించామన్నారు. టోల్ ఫ్రీ, ప్రజాపాలన సేవా కేంద్రాలు, ఆన్లైన్ ఫామ్ డౌన్లోడ్ చేసి సమర్పించడం ద్వారా పాల్గొన వచ్చని తెలిపారు.ఎంపీడీవోలకు సూచనలు చేస్తూ తెలంగాణలో తొలిసారి చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాది, రాజకీయ కుల సర్వే లో ఎవరైతే వివిధ కారణాలచే పాల్గొనలేదో అటువంటి వారి కోసం మరోసారి సర్వే కొరకు అవకాశం ఉంటుందని, ఈ నెల 16 నుంచి 28 వరకు అవకాశం కల్పిస్తామని , ఇందుకు గాను టోల్ ఫ్రీ, నెంబర్ 04021111111 కు ఫోన్ చేయవచ్చు అని, ఎంపీడీవో, మున్సిపల్ ఆఫీసు లో ఉన్న ప్రజాపాలన సేవాకేంద్రాల ద్వారా లేదా ఆన్లైన్ ఫామ్ డౌన్లోడ్ చేసుకొని వివరాలు నింపిన తరువాత వాటిని ప్రజాపలన కేంద్రాలలో ఇచ్చి తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఈరోజు నుండి 28 వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 05.00 గంటలవరుకు అన్ని ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లోని ప్రజా పాలన సేవా కేంద్రాలు తెరిచి ఉంటాయని తెలిపారు. ఈ ప్రజా పాలన సేవా కేంద్రాల్లోఈ అవకాశాన్నిఇంతకు ముందు సర్వే లో పాల్గొనని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు .ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మెదక్ ఎంపీడీవో రఘు సంబంధిత పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# రోడ్డెక్కిన మహిళా లోకం



- డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ
- అడుగడుగునా అడ్డుకున్న పోలీస్ యంత్రాంగం
- మహిళలకు, పోలీసులకు మధ్య తోపులాట
- నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

**గుమ్మడిదల రూరల్, ఫిబ్రవరి 16 సిరి న్యూస్ :** డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా 12 రోజులుగా ఆందోళన చేపడుతున్న పూర్తి స్థాయిలో ఎత్తివేయడం లేదని జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతున్నారు. ఆదివారం మండల కేంద్రమైన గుమ్మడిదలలో కట్టలు తెంచుకొని మహిళలోకం భారీగా తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. అన్ని వర్గాల ప్రజలు ముందుకు వచ్చి ఆందోళన చేపడుతున్న అధికార యంత్రాంగం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. పోలీసు బలగాలను పెట్టి ఎంత ఇబ్బందులకు గురిచేసిన మా ఇబ్బందులను మేము నిర్విరామంగా ఎదురికోవలసిన పరిస్థితి వస్తుందని ఈ ఆందోళన చేస్తున్నామని ఈ డంపింగ్ యార్డ్ పూర్తిగా ప్యారా నగర్ నుండి ఎత్తి వేసే వరకు ఈ ఆందోళన కార్యక్రమం విరమించేది లేదని జేఏసీ ప్రకటించింది. ఈ రిలే నిరాహారదీక్షలో కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు పాల్గొంటున్నారు. ఆదివారం రోజున అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు రిలే దీక్షలో పాల్గొన్నారు. గుమ్మడిదల నుండి అన్నారం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.

## మహిళల నిరసన..

ప్యారా నగర్ లో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ వద్దకు పోయి పనులు జరుగుతున్నవా లేవా తెలుసుకోవడానికి మహిళాలోకం కట్టలు తెంచుకొని ముందుకు వచ్చింది గుమ్మడిదల నుండి పారానగర్ లో ఏర్పాటు చేస్తున్న డంపుయాడింగ్ వరకు పోవడానికి బయలుదేరిన సమయంలో పోలీస్ యంత్రాంగం అడ్డుకున్నారు అయినా లెక్క చేయకుండా మహిళలు ప్రధాన రహదారి పైన ముందుకు సాగారు. అడుగడుగునా పోలీస్ యంత్రాంగం అడ్డుపడుతున్న మహిళలు మాత్రం డంపింగ్ యార్డ్ వరకు ప్రయత్నం సాగించిన పోలీసులు అడ్డగించారు. ఈ తోపులాటలో కొన్ని అసభ్యకరమైన సంఘటనలను చోటు చేసుకున్నాయని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు పోలీసు లు ఇష్ట రాజ్యాంగ ప్రవర్తిస్తున్నారని మహిళలు వాపోయారు.

## డంపింగ్ యార్డ్ ను తప్పకుండా పంపించాలి: నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

ప్యారా నగర్ లోని డంపింగ్ యార్డ్ ముట్టడికి ప్రయత్నించిన మహిళలకు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మద్దతు ప్రకటించి వారి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్యారా నగర్ లో జరుగుతున్న పనులను తప్పకుండా చూపించాలని డిమాండ్ చేశారు తహసిల్దార్ గారితో మాట్లాడి రేపు తప్పకుండా డంపింగ్ యార్డ్ ను జాయింట్ యాక్షన్ కమిటీకి చూపించాలని ఎస్సై గారిని కోరినారు. మహిళల పట్ల పోలీసు యంత్రాంగం చేయి చేసుకోవడం జరిగిందని ఇలాంటి పుణ్యాలతో జరుగుతే ఆందోళన కార్యక్రమం ఉదృతం చేస్తామని హెచ్చరించారు.





## నల్లవల్లిలో కొవ్వొత్తుల ర్యాలీ..

ఖబర్దార్ ఖబర్దార్ జిహెచ్ఎంసి, గో బ్యాక్ గో బ్యాక్ రామ్ కి అంటూ నినాదాలు చేస్తూ నల్లవల్లి గ్రామంలో ఆదివారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయం నుండి ప్రధాన వీధుల గుండా కొవ్వొత్తుల ర్యాలీని గ్రామస్తులు నిర్వహించారు. డంపింగ్ యార్డ్ కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



## మంత్రి ఫోన్ కాల్‌తో..
# మెరుగైన వైద్యం

**అందోల్ , ఫిబ్రవరి 16 సిరి న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా మారేడుపల్లి కి చెందిన ప్రమీల అనే మహిళ అనారోగ్యంతో ఉస్మానియా ఆసుపత్రికి వెళ్తే ఆమెకు ఆధార్ కార్డు లేదని వైద్యం చేయడానికి నిరాకరించిన ఘటనపై పత్రికలో వచ్చిన వార్త కథనంపై ఉస్మానియా ఆస్పత్రి వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ. అనారోగ్యంతో బాధపడుతున్న ప్రమీలకు వెంటనే మెరుగైన వైద్యాన్ని అందించాల్సిందిగా ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ ను మంత్రి ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు ప్రమీలకు మెరుగైన వైద్యాన్ని అందించారు. ప్రమీల ఆరోగ్యం క్రమంగా మెరుగైందని ఉస్మానియా ఆసుపత్రి వైద్యులు మంత్రి దామోదర్ రాజనర్సింహ కి తెలియజేశారు.

## ఎల్ఐసీ భీమా డబ్బుల కోసం బావని హత్య చేసిన బామ్మర్ది

**సంగారెడ్డి, ఫిబ్రవరి 16 సిరి న్యూస్:** భీమా డబ్బులకు ఆశపడి మతిస్థిమితం లేని బావని బామ్మర్ది హత్య చేశాడు. ఈ ఘటన సంగారెడ్డి అమీన్పూర్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మెదక్ జిల్లా పాపన్నపేటకు చెందిన గోపాల్ నాయక్(42) సంగారెడ్డి అమీన్పూర్‌లో నివాసం ఉంటున్నాడు. అతడికి కొన్నాళ్లుగా మతిస్థిమితం లేదు. శుక్రవారం సాయంత్రం నుంచి గోపాల్ నాయక్ కనిపించడం లేదని కుటుంబసభ్యులు వెతుకుతుండగా..అమీన్పూర్‌లో స్మశాన వాటిక వద్ద చనిపోయి కనిపించారు. వెంటనే తన కుమారుడు సుధీర్ అమీన్పూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. మృతుని బామ్మర్ది నరేష్‌పై అనుమానం రావడంతో పోలీసులు లోతుగా విచారించారు. హత్య చేసింది బామ్మర్ది నరేష్‌నాయక్ అని నిర్ధారణకు వచ్చారు. గతంలో మతిస్థిమితం లేని బావ గోపాల్ నాయక్ పేరు మీద జేసీబీ కొనుగోలు చేశాడు. అలాగే మూడు నెలల క్రితం బావ పేరు మీద దాదాపు రూ.25 లక్షలు ఎల్ఐసీ బీమా తీసుకున్నాడు. బావని హత్య చేస్తే ఎల్ఐసీ డబ్బులతో పాటు జేసీబీ కోసం తీసుకున్న రుణం కూడా మాఫీ అవుతుందని పన్నాగం పన్నాడు. శుక్రవారం గోపాల నాయక్‌ను అమీన్పూర్ స్మశాన వాటిక వద్దకు తీసుకెళ్లి స్నేహితునితో కలిసి గొంతు నులిమి హత్య చేశాడు. మృతదేహాన్ని అక్కడే వదిలేసి వెళ్లిపోయాడు. మృతుని కుమారుడు ఫిర్యాదు మేరకు అమీన్పూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిపారు.

# వీడిన మిస్టరీ
## ఎట్టకేలకు దశరథ్ మృతదేహం లభ్యం



**నారాయణఖేడ్ ఫిబ్రవరి 16 (సిరి న్యూస్)** దశరథ్‌ని నేనే చంపానని పోలీస్ స్టేషన్లో లొంగిపోయిన గోపాల్ కానీ మృతదేహాన్ని మాత్రం చూపించకుండా రెండు రోజులుగా పోలీసులకు కంటిమీద నిద్ర లేకుండా చేసిన గోపాల్, తనదైన స్టైల్ లో విచారణ జరపడంతో ఆదివారం ఉదయం మేఘ నాయక్ తండా గుట్టల్లో మృతదేహాన్ని పోలీసులకు గోపాల్ చూపించారు. దీంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు నిజాంపేట్ మండలం మేఘ్యు తండా శివారులో జరిగిన హత్య కేసులో ఎట్టకేలకు మృతదేహం లభ్యమైంది. పోలీసు బలగాలు భారీగా మొహరించాయి.నిజాంపేట్ మండలం రామచందర్ నాయక్ తండాకు చెందిన దశరథ్ (26) తన కుటుంబ సభ్యులతో సంగారెడ్డిలో లారీ నడుపుతూ జీవనం కోన సాగిస్తున్నాడు.దశరథ్ కు ఇద్దరు పిల్లలు ఉన్నారు.రెండు రోజుల నుంచి దశరథ్ కనిపించడం లేదని దశరథ్ భార్య సోనీ బాయ్, సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



చేయడం జరిగింది. నిజాంపేట్ మండలం మేఘ్యు నాయక్ తండాకు చెందిన గోపాల్ శనివారం నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్ లో దశరథ్‌లు నేనే చంపానని లొంగిపోయి మేఘ నాయక్ తాండ శివారులోని అటవీ ప్రాంతంలో నేనే దశరథ్ ను హత్య చేసి పెట్రోల్ పోసి పూర్తిగా దహనం చేశానని గోపాల్ పోలీసులకు లొంగిపోయాడు.దీంతో పోలీసులు గోపాలను అదుపులోకి తీసుకొని తనదైన స్టైల్లో విచారణ జరపగా మేఘ నాయక్ తండా శివారులో దశరథ్ మృతదేహాన్ని గుట్టల్లో సగం కాలిన మృతదేహం పోలీసులు కనుగొన్నారు. నిజాంపేట్ మండలం మేఘూ నాయక్ తండాకు చెందిన గోపాల్ కూతురు మైనర్ అమ్మాయి జహీరాబాద్, నియోజకవర్గం మొగుడంపల్లి,హాస్టల్లో 9వ తరగతి చదువుతుంది.మైనర్ అమ్మాయి అయినా గోపాల్ కూతుర్ని దశరథ్ ప్రేమిస్తున్నాడని అనుమానంతో గోపాల్,.. దశరథ్‌ను హత్య చేశాడని దశరథ్ కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. మృతదేహం లభ్యమైన ప్రదేశం చుట్టూ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడంతో మీడియాకు సంఘటన స్థలానికి వెళ్లేందుకు అనుమతిని నిరాకరించిన పోలీసులు పికెటింగ్ ఏర్పాటు చేసి ఎవరికీ ప్రవేశం లేకుండా నిరోధించారు.ఈ హత్యకు సంబంధించి పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. అంతర్గత విభేదాలే హత్యకు కారణమా? లేదా మరో కోణం ఉందా? అనే దిశగా పోలీసులు విచారణ చేపట్టారు. మరిన్ని వివరాలు అధికారిక ప్రకటన తరువాత తెలియనున్నాయి.

# ఆధ్యాత్మిక చైతన్య వేదిక ధర్మ రక్ష దీక్ష

**సదాశివపేట, ఫిబ్రవరి 16 (సిరి న్యూస్)** సంగారెడ్డి జిల్లా సదాశిపేట పట్టణం లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో నిర్వహించిన ధర్మ రక్ష దీక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శివశక్తి వ్యవస్థాపకులు & జాతీయ అధ్యక్షులు కరుణాకర్ సుగ్గుణ, జాతీయ సాహిత్య పరిషత్ ప్రాంత ప్రధాన కార్యదర్శి మావుదూరు సూర్యనారాయణ మూర్తి, శివశక్తి జాతీయ ప్రధాన కార్యదర్శి కళ్యాణ్ కుమార్ చెట్లపల్లి, అడ్వకేట్ పట్లోళ్ల సమరసింహారెడ్డి, శివశక్తి ఉమ్మడి మెదక్, రంగారెడ్డి జిల్లా సమన్వయకర్త సాయికుమార్ గౌడ్, ఎంపీ శ్యామ్ రావు సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, డాకూర్ శివ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇప్పపల్లి చంద్రశేఖర్, జిల్లా కోఆర్డినేటర్ పట్నం సురేష్, సంగారెడ్డి జిల్లా



శివశక్తి సభ్యులు సదాశివపేట మండల సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ధర్మ రక్ష దీక్ష కార్యక్రమం హిందువుల పైన జరిగే దాడుల గురించి వివరిస్తూ అవి రాజ్యాంగం ప్రకారం చట్టాలను గౌరవిస్తూ ఎలా ఎదురుకోవాలని అనే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. హిందూ సమాజం పైన జరుగుతున్నటు వంటి మతమార్పిడులను ఎలా ఎదుర్కోవాలి, మళ్ళీ లవ్ జిహాదులను ఎలా ఎదుర్కోవాలి అనేది తెలియజేయడం జరిగింది. గోరక్షణ చట్టాన్ని గౌరవిస్తూ ఏ విధంగా గోరక్షణ చేయాలి అనే విశాల పైన అవగాహన జరిగింది. చట్టాలకు రాజ్యాంగానికి లోబడి ప్రవర్తించాలని ప్రతి హిందువు వ్యవహరించాలని చెప్పడం జరిగింది.

- ఇది కూడా తెలియకపోతే ఎట్లా?
- బండి సంజయ్‌కు జగ్గారెడ్డి కౌంటర్

# భర్తది ఏ కులమైతే.. భార్యది అదే కులం..

**సంగారెడ్డి, ఫిబ్రవరి 16 సిరి న్యూస్:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌ది ఏ కులం, మతమో చెప్పాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఆదివారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గాంధీలపై బండి సంజయ్ తెలిసి మాట్లాడారా? తెలియక మాట్లాడారా? అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ అంటే ఓ చరిత్ర అని, స్వాతంత్ర్య సంగ్రామం నుంచి వచ్చిన కుటుంబం వారిదని వివరించారు. రాహుల్ గాంధీ కుటుంబం బ్రాహ్మణులు, హిందువులు అని తెలిపారు. బ్రాహ్మణులు హిందువులు కారా? అని బండి సంజయ్‌కు ఏదైన డౌట్ ఉంటే ప్రశ్న అడగవచ్చని విమర్శించారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత గాంధీల కుటుంబం కులమతాలకు అతీతంగా ఉందని జగ్గారెడ్డి అన్నారు. ఆయన కుటుంబం ఎప్పుడూ రాజకీయంగా కులాన్ని వాడుకోలేదని చెప్పారు. దేశంలో హిందూ సంప్రదాయం ప్రకారం భర్తది ఏ కులమైతే.. భార్యది అదే కులం అవుతుందని వెల్లడించారు. హిందూ ధర్మంపై రాజకీయం చేసి, ఓట్లు అడిగి బతికే బండి సంజయ్‌కు ఇది కూడా తెలియకపోతే ఎట్లా? అని నిలదీశారు.



# పుణ్యం కోసం వస్తే రోగాలపాలు!



- ఏడుపాయల్లో చికెన్ సెంటర్ల ఇష్టారాజ్యం
- అపవిత్రమవుతున్న ఆలయ ప్రాంగణం
- పట్టించుకోని దేవాదాయ శాఖ అధికారులు
- రోడ్డు ప్రక్కన చికెన్ వ్యర్థాలు పారవేత
- కల్వర్టుల కింద చికెన్ వ్యర్థాల దుర్వాసన
- భక్తులకు ఇబ్బందిగా మారుతున్న వైనం

**తెలంగాణలోనే రెండవ అతి పెద్ద జాతర నిర్వహించే ఏడుపాయల వనదుర్గామాత ఆలయ ప్రాంగణం కలుషితమవుతోంది. దుర్వాసనతో ముక్కుపుటాలు అదురుతున్నాయి.. ఇష్టారీతిగా చికెన్ సెంటర్ల నిర్వాహకులు ఆలయ ప్రాంగణ పవిత్రను దెబ్బతీ స్తున్నారు.. లక్షలాది మంది భక్తులు అమ్మవారి దర్శనానికి వస్తే అభద్రతాభావానికి గురవుతున్నారు...ఇంత జరుగుతున్నా దేవాదాయ శాఖ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు.. ఏడుపాయల్లో కబేలా ఉన్నప్పటికీ చెకెన్ సెంటర్లకు అనుమతి ఎవరిచ్చారన్నది అంతుచిక్కని ప్రశ్న.. భక్తులు పుణ్యం కోసం వస్తే రోగాలు కొనితెచ్చుకునేలా ఉందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..**

-పాపన్నపేట, (సిరిన్యూస్)



పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల శ్రీ వన దుర్గ భవాని మాత ఆలయం వద్ద ఇష్టానుసారంగా చికెన్ సెంటర్ లు నిర్వహిస్తున్నారు. హిందూ ఆలయల వద్ద చికెన్, మాంసం నిషేధం ఉన్నప్పటికీ కొందరు చికెన్ సెంటర్ల నిర్వాహకులు ఇష్టానుసారంగా అమ్మవారి దర్శనానికి వెళ్లే రోడ్డులో చికెన్ శుభ్రం చేసిన కలుషితమైన నీటీని రోడ్డుపైనే పారబోయడం వల్ల భక్తులు అపరిశుభ్రమైన నీటి తడిలో దర్శనాలకు వెళ్తున్నారు. బోనాలు తీసే మహిళలు భక్తులు నడుచుకుంటూ వెళ్లి అమ్మవారిని దర్శించుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. అలాగే చికెన్ వ్యర్థ పదార్థాలను రాత్రి సమయమైన తర్వాత నాగసాన్‌పల్లి వైపు రహదారి పక్కకు కల్వర్టుల కింద చికెన్ వ్యర్థ పదార్థాలను పడేసి వెళ్లిపోతున్నారు. మరునాడే ఆ ప్రాంతంలో వ్యర్థ పదార్థాలు కుళ్లిపోయి దుర్వాసన వెదజల్లుతుంది. ఏడుపాయల పరిసర ప్రాంతాలలో ఎక్కడ పడితే అక్కడ చికెన్ వ్యర్థ పదార్థాలు పడేయడం వల్ల దుర్వాసన వెదజల్లుతుంది.

### ముక్కుపుటాలు అదిరే దుర్వాసన..

శని, ఆదివారాలు, సెలవు రోజుల్లో ఏడుపాయలకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల అమ్మవారిని దర్శించుకున్న తర్వాత భక్తులు సేద తీరడానికి, వంట వార్పు చేసుకోవడానికి చల్మకుంట లో రహదారి ఇరువైపులా భక్తులు సేదతీరి కుటుంబ సమేతంగా మంటవార్పు చేసుకొని వన భోజనాలు చేస్తారు. రోడ్డుకు ఇరువైపులా చికెన్ వ్యర్థ పదార్థాలను పడేయడం వలన దుర్వాసన వెలుబడడంతో భక్తులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. దేవాలయం ఆధ్వర్యంలో ట్రాక్టర్ల ద్వారా చెత్త సేకరణ చేస్తున్నప్పటికీ చికెన్ సెంటర్ షాపుల నిర్వాహకులు నిర్లక్ష్యంగా రోడ్డు పక్కల కల్వర్టుల కింద చికెన్ వ్యర్థ పదార్థాలను పారబోస్తున్నారు. ఈ వ్యర్థాల వల్ల అనేక రోగాలు వచ్చే అవకాశం ఉంది.

అంతేగాకుండా చికెన్ వ్యర్థ పదార్థాల కోసం రోడ్డుపై గుంపులు గుంపులుగా కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతుండడంతో ప్రయాణం చేసే భక్తులకు ప్రమాదంగా మారిందని ఆందోళన చెందుతున్నారు.

### నిద్రావస్థలో దేవాదాయ శాఖ

ఏడుపాయల ఆలయ ప్రాంగణాన్నిపరిశుభ్రంగా ఉంచాల్సిన దేవదాయ శాఖ అధికారులు ఏ మాత్రం చొరవ తీసుకోవడం లేదని భక్తులు విమర్శిస్తున్నారు. చికెన్ సెంటర్ల నిర్వాహకులకు ఏడుపాయల దేవస్థానం వద్ద చికెన్ సెంటర్లు నిర్వహించడానికి అనుమతులు ఎవరు ఇచ్చారనే ప్రశ్న ఎదురవుతుంది. ఒకవేళ అనుమతులు ఉంటే వాటి నియమ నిబంధనలు పాటిస్తున్నారా లేక హిందూ దేవాలయమైన శ్రీ వన దుర్గ భవాని ఆలయానికి వచ్చే భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా చికెన్ సెంటర్ నిర్వాహకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా దేవాదాయశాఖ అధికారులు వారిపై తగిన చర్యలు తీసుకోవాలని భక్తులు స్థానికులు కోరుతున్నారు. మేకలు, గొర్రెలు, కోళ్లు కోయడానికి కబేల ఉండగా ఈ చికెన్ సెంటర్లకు అనుమతులు ఎవరిచ్చారనే సందేహాలు కలుగుతున్నాయి.



## మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

**రామాయంపేట ఫిబ్రవరి 16 (సిరి న్యూస్)** మాజీ మంత్రి కేటీఆర్ రామాయంపేట మీదుగా వెళుతున్న క్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి దేవేందర్ రెడ్డి తో పాటు, స్థానిక మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ తోపాటు బిఆర్ఎస్ నాయకులు రామాయంపేట పట్టణ శివారులోని ఆద్య హోటల్లో కేటీఆర్ ను కలిసి తదితరులు పలకరించడం జరిగింది. రాబోయేది టిఆర్ఎస్ పార్టీని అందరూ పట్టుదలతోటి ఒకే తాటిపై ఉండి బిఆర్ఎస్ పార్టీని బలపరుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాదే చంద్రం, అస్నుద్దిన్, కన్నాపురం కృష్ణ గౌడ్, నర్సింగరావు, మర్కు సతీష్ పాల్గొన్నారు.



## పేద వధువుకు అండగా నిలిచిన ఏవీ ఆర్ ఫౌండేషన్

**హత్నూర ఫిబ్రవరి 16 సిరి న్యూస్:** హత్నూర మండలంలోని కాసాల గ్రామానికి చెందిన ఎరుకలి స్వరూప, కుమార్, దంపతుల కూతురు వివాహానికి ఏవిఆర్ ఫౌండేషన్ తరఫున వ్యవస్థాపకులు అందోలు యాదయ్య పుస్తె మెట్టెలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏవిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సామాజిక ఆర్థిక కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. నూతన వధువుకు మా ఫౌండేషన్ తరపున సాయం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అందోలు రాములు, చాకలి భాగయ్య, బక్క భూమయ్య, అందోల్ ఆశయ్య, అనంతరం నూతన వధూవరుల కుటుంబ సభ్యులు ఏవిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు యాదయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



- సాహసోపేత నిర్ణయం కుల గణన
- గాలిలో దీపంగా మారిన గజ్వేల్ అభివృద్ధి
- సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి
- భారీగా బెజుగామ గ్రామ యువత కాంగ్రెస్ లో చేరిక

**గజ్వేల్, ఫిబ్రవరి 16(సిరి న్యూస్):** పేదల సంక్షేమంకాంగ్రెస్ప్రభుత్వలక్ష్యంకాగా,ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత చారిత్రాత్మకంగా నిలుస్తుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంటనర్సారెడ్డి పేర్కొన్నారు.ఆదివారం రోజు కాంగ్రెస్ నేత శివారెడ్డి, మల్లేషం గౌడ్ ఆధ్వర్యంలో బెజుగామకు చెందిన పలువురు యువకులుప్రవీణ్, అనిల్ ,కరుణాకర్, దివాకర్, రాజు, మహిపాల్, శ్యాం కుమార్, స్వామి, ప్రవీణ్, సాయి, మధు, అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరగా, డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి పార్టీ కండువా కప్పి వారిని స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరుతున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా కుల గణన సాహసోపేతమని, చారిత్రాత్మకంగా నిలుస్తుందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీ అమలుకు కాంగ్రెస్ కట్టుబడి పనిచేస్తుండగా, అన్ని వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీ ఎజెండాగా ఆయన ప్రకటించారు. పంట రుణమాఫీ, రైతు భరోసాతో అన్నదాతలు సంతోషంగా ఉండగా, త్వరలోనే అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డుల పంపిణీ, ఇండ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని జీర్ణించుకోలేని ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా చేస్తున్న విమర్శలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధీటుగా తిప్పికొట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్ అమలుకు సుముఖంగా ఉండడంతో సీఎం రేవంత్ రెడ్డి బీసీల పాలిట దైవంగా నిలుస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా గజ్వేల్ అభివృద్ధి గాలిలో దీపంగా మారిందని, గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ బయటకు రాడని, దీంతో ఎక్కడి సమస్యలు అక్కడే పెండింగ్ దశలో నిలిచిపోతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, నక్క రాములు గౌడ్ తదితరులుపాల్గొన్నారు.

## జర్నలిస్టులు ప్రతిపక్ష పాత్ర పోషించాలి

### మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్



**గజ్వేల్, ఫిబ్రవరి 16 (సిరి న్యూస్) :** తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ తెలంగాణలో అనేక పోరాటాలు చేసిందని జర్నలిస్టులు ప్రతిపక్ష పాత్ర పోషించి ప్రభుత్వాన్ని నిత్యం ప్రశ్నిస్తూ ప్రజల వైపు ఉండాలని అన్నారు.తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి ఈటల రాజేందర్ కు 2025 డైరీ తో పాటు క్యాలెండర్ అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కప్పర్ ప్రసాద్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ప్రతినిధిగా గ్రామీణ స్థాయి నుంచి ఎదిగిన ఎంపీ ఈటల రాజేందర్ ను చూస్తే గర్వంగా ఉందన్నారు. జర్నలిస్టుల సమస్యల కోసం పార్టీలో చర్చించి జర్నలిస్టుల పక్షాన పార్లమెంటులో ఇతర వేదికలపై మాట్లాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీకాంత్ చారి, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు చంద్ర శేఖర్, రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పందివాగు పచ్చని అటవీ ప్రాంతంలో పుట్టింది



- పంది వాగు ప్యారా నగర్ డంపింగ్ యార్డ్ ఏర్పాటయితే కలుషితమవనున్న నీరు
- గుమ్మడిదల ఆలయ కమిటీ చైర్మన్ మద్దుల బాల్ రెడ్డి

**గుమ్మడిదల రూరల్, ఫిబ్రవరి 16 (సిరి న్యూస్) :** పచ్చని దట్టమైన అటవీ ప్రాంతం అందులో నుండి స్వచ్ఛమైన మంచినీటి పారుకం అది ఏదో కాదు నర్సాపూర్ చెరువులోకి పోయే పంది వాగు పుట్టుక. ఈ విషయమై ప్యారా నగర్ గ్రామస్తుల తో పాటు గుమ్మడిదల ఆలయ కమిటీ చైర్మన్ మద్దుల బాల్ రెడ్డి ఈ విషయాన్ని గుర్తించి ప్రజల ముందుకు తీసుకువచ్చారు. వివరాలకు వస్తే గుమ్మడిదల మండల పరిధిలోని ప్యారా నగర్ గ్రామ సమీపంలోని బుగ్గ కుంట వద్ద ఎత్తయిన పెద్ద కొండ ప్రాంతం నుండి నీరు చెమ్మగా కారుతూ పంది వాగు ద్వారా నర్సాపూర్ చెరువులోకి చేరుతుందని తెలిపారు. చుట్టూ దట్టమైన అడవి ప్రాంతం ఈ అడవి ప్రాంతంలో బుగ్గ కుంట వద్ద నీరు పుట్టి పిల్ల కాలువల ద్వారా గుట్టలు ఎత్తు ప్రాంతాలను తట్టుకుంటూ ముందుకు పోతూ చివరకు పంది వాగు ద్వారా నర్సాపూర్ పెద్ద చెరువులోకి ఈ నీరు చేరుకుంటుంది. ఈ ఈ పంది వాగు పుట్టుక ప్రాంతానికి చేరువలోనే ఈ డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం జరుగుతుంది ఇది ఏర్పాటు చేయడం వల్ల నీరంతా కలుషితంగా మారి భారీ ప్రాజెక్టుగా తలపించే నర్సాపూర్ చెరువు కలుషిత ప్రాంతంగా మారిపోయే అవకాశం ఉందని వారు తెలిపారు. వందల ఎకరాలకు సాగునీరు అందించే సామర్థ్యం గల ఈ చెరువు పరిస్థితి ఆగమ్య గోచరంగా మారుతుందని వారు తెలిపారు. దయచేసి ఇరు గ్రామాల ప్రజలు వచ్చి ఈ ప్రాంతం నుండి నీరు ఎక్కడికి చేరుతుందోనని స్పష్టంగా చూడవచ్చునని వాళ్లు కోరారు. ఈ డంపింగ్ యార్డ్ వల్ల ఎన్నో రకాల నష్టాలు వాటిల్లే అవకాశం ఉందని పచ్చని అటవీ ప్రాంతం కాలుష్య భరితంగా మారే అవకాశం ఉందని నీటి ప్రవాహాలు కలుషితంగా మారే ప్రభావం ఉందని ఈ విషయమై అధికారులు స్పందించి డంపింగ్ యార్డ్ ను ఈ ప్రాంతం నుండి ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు వారి వెంటబడి సరిరెడ్డి గారి వెంకట్రాంరెడ్డి, రైతు శ్రీనివాస్ పాల్గొన్నారు

## కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉదయ్ బాబు మోహన్



**ఆందోల్, ఫిబ్రవరి 16 సిరి న్యూస్ :** తెలంగాణ తొలి ముఖ్య మంత్రి సోమవారం కేసీఆర్ జన్మ దినం సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర యువనాయకుడు ఉదయ్ బాబు మోహన్. కెసిఆర్‌ను ఒకరోజు ముందే ఆదివారం స్వయంగా కలిసి రుద్రాక్ష మొక్కను బహుక రించి పుట్టినరోజు శుభా కాంక్షలు తెలిపారు.

## ఘనంగా చండీ హవనం

**సదాశివపేట, ఫిబ్రవరి 16 సిరి న్యూస్:** శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం శ్రీ గురు గంగాధర మహాస్వామి ఆశ్రమం 29వ వార్షికోత్సవ మహోత్సవంలో భాగంగా షరస్థల బ్రహ్మ 108 శ్రీశ్రీశ్రీ శివయోగి శివాచార్య మహా స్వామి వారి సాన్నిధ్యమున నిర్వహించబడుతున్నటు వంటి జాతర ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు మహా చండీ హవనం అంగరంగ వైభవంగా కొనసాగింది. పూజ స్వామీజీ మాట్లాడుతూ శక్తి స్వరూపమైనటువంటి చండీ హవనం సర్వ శ్రేయస్కరమని భక్తులు కోరిన కోరికలు తీర్చే అమ్మవారు చండి మాతగా ఏడు రోజులపాటు ఈ క్షేత్రంలో హవన సమయంలో దర్శనం ఇవ్వనున్నట్లు తెలిపారు. భక్తులు కూడా ఎంతో అట్టహాసంగా ఈ చండీ హవనంలో పాల్గొని చాలా ఆనందాన్ని వ్యక్తపరచినట్లు అర్చకులు జంగం మహేష్ స్వామి అన్నారు.ఈ కార్యక్రమంలో మడివాలయ స్వామి, విజయ్ కుమార్ స్వామి, ఓంకార స్వామి భక్తులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న కోదండరాం



**సంగారెడ్డి, ఫిబ్రవరి 16 సిరి న్యూస్:** టీజేఎస్ నాయకుడు కుమ్మరి సాయిలు కుమార్తె సంధ్య,అమరేందర్‌ల వివాహానికి టీజేఎస్ ఛైర్మన్, ఎమ్మెల్సీ ప్రొ.కోదండరాం హాజరై పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో కరీంనగర్ టీచర్ ఎంఎల్సి అభ్యర్థి టీపీటీఫ్ మాజీ అధ్యక్షులు టీజెఏసి చైర్మన్ వై అశోక్ కుమార్. టీజెఎస్ జిల్లా అధ్యక్షులు తుల్జరెడ్డి, టీజెఏసి కో ఆర్డినేటర్ , శ్రీధర్ మహేంద్ర, టీజెస్ నాయకులు ఆశప్ప , టీజెఏసి నాయకులు మల్లయ్య, ఎం జి అన్వర్, మంజీరా స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు మానయ్య, మల్లయ్య. అందోల్ కృష్ణ, పోచయ్య శిరోమణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉర్సు ఉత్సవాలు పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి




**గజ్వేల్ ఫిబ్రవరి 16 (సిరి న్యూస్) :** గజ్వేల్ పట్టణంలోని గ్యారా షహీద్ దర్గా మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుంది. కుల మతాలకతీతంగా ఉమ్మడి మెదక్ జిల్లాతో పాటు సమీప జిల్లాల ప్రజలు ఈ దర్గాను దర్శించుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. గ్యారా షహీద్ దర్గాలో ప్రార్థనల అనంతరం పరిస్థితి చక్కబడి పాడి పంటలు సమృద్ధిగా పండినట్లు ప్రచారంలో ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని ముత్తవల్లిల ఆధ్వర్యంలో ప్రతి ఏటా రెండు రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తుంటారు. శని, ఆదివారం గ్యారా షహీద్ దర్గాకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఇందులో భాగంగానే గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నేతృత్వంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరాగా, గంధం, మిఠాయి, కొబ్బరికాయలు దర్గాలో సమర్పించి ఫాతీహా కార్యక్రమంలో పాల్గొన్నారు. గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మజీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ మతీన్, నాయకులు సాజిద్ బేగ్, సమీర్, రాములు గౌడ్, డాక్టర్ వహీద్, అజ్గర్, రమేష్ గౌడ్, గుంటుకు శ్రీను, అంజద్, శివారెడ్డి, నరసింహారెడ్డి, ఊడెం శ్రీనివాస్ రెడ్డి, దప్పు గణేష్, కోడాకండ్ల బాలు, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రసన్న ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



**మెదక్ రూరల్, ఫిబ్రవరి 16 సిరి న్యూస్ :** పాపన్నపేట మండల పరిధిలోని ప్రసన్నఆంజనేయ స్వామి ఆలయ పునః ప్రతిష్ఠ మహోత్సవాలలో పాల్గొన్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి అనంతరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యేని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి,నాయకులు సుభాష్ చంద్ర గౌడ్, పండరి గౌడ్, భూమా గౌడ్,బద్రి మల్లేశం అంతోని, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**చేగుంట, ఫిబ్రవరి 16 సిరి న్యూస్ :**మెదక్ జిల్లా చేగుంట పట్టణ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి తొడుపునూరి నాగరాజు ద్వితీయ కుమారుడు కుష్వంత్, తనుజ ల వివాహ వేడుకల్లో పాల్గొన్న వేములవాడ శాసనసభ్యులు, కాంగ్రెస్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, అనంతరం వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమం లో ప్రముఖ సంఘసేవకుడు అయిత పరంజ్యోతి, చేగుంట సొసైటీ డైరెక్టర్ రఘురాములు, చలపతి,సుధాకర్,ఎల్లం,రామలింగం తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# సగర శంఖారావంకు తరలివెళ్లిన నాయకులు



**రామయంపేట ఫిబ్రవరి 16 (సిరి న్యూస్) :** హలో సగర.. చలో నాగర్ కర్నూల్ సగర శంఖారావం కార్యక్రమానికి మెదక్ జిల్లా సగర సంఘం నాయకులు బయలుదేరి వెళ్లారు. రామాయంపేట మండల కేంద్రం నుండి వాహనాలలో జిల్లా ప్రధాన కార్యదర్శి మర్కు నగేష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కల్లెట్ల రవీందర్,జిల్లా ఉపాధ్యక్షులు అడివయ్య,జిల్లా ప్రచార కార్యదర్శి ఉప్పరి యాదగిరి జిల్లా కార్యవర్గ సభ్యులు నవీన్,ఎగొండ అల్లాదుర్గం మండలం అధ్యక్షులు సాయిలు సగర పలువురు బయలుదేరి వెళ్లారు.ఈసందర్భంగా జీవో నెంబర్ 59ని సవరణ చేసి సగరులకు రిజర్వేషన్ సంఖ్య పెంచి స్థానిక సంస్థ ఎన్నికల్లో సగరులకు ప్రభుత్వం అత్యధిక సీట్లు కేటాయించాలన్నారు. ఈ డబ్ల్యూ ఎస్ సవరణ చేసి సగరులకు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలని వారి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా సగర సంగం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థులను గెలిపించాలి

- ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఇంటింటికి ప్రచారం



**రామయంపేట, ఫిబ్రవరి 16 (సిరి న్యూస్):** ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు గ్రాడ్యుయేట్,ఉపాధ్యాయ ఓటర్లు సిద్ధంగా ఉన్నారని సంగారెడ్డి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి,మెదక్ అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ అన్నారు.మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ నాయకులు ఎమ్మెల్సీ అభ్యర్థుల పక్షాన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ప్రతి ఇంటి వద్దకు వెళ్లి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం చేసిన మోసాలను ఓటర్లకు వివరించి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాల్క కొమురయ్యను ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నమైన శ్రీనివాస్,ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్, బీజేపీ సీనియర్ నాయకులు వెలుముల సిద్ధ రాములు.పట్టణ అధ్యక్షులు అవినాష్ రెడ్డి,మండల అధ్యక్షులు నవీన్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి దిలీప్, సీనియర్ నాయకులు శంకర్ గౌడ్,కటికె కార్తీక్,అక్కల అనిల్. సతీష్. నాగరాజు. లక్ష్మణ్. మెట్టు రమేష్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపుకోసం ఇంటింట ప్రచారం



**కొల్చారం, ఫిబ్రవరి 16 సిరి న్యూస్:** కొల్చారం మండల పరిధిలోని పలు గ్రామాలలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు హరీష్ ఆధ్వర్యంలో ,MLC టీచర్స్ ఇంచార్జ్ గిరి. గ్రాడ్యుయేట్స్ ఇంచార్జ్ ఎంచర్ల శేఖర్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్, గుండు నాని , బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పల్లె రవి కాంత్. కొల్చారం బూతు అధ్యక్షులు తమ్మలి సంతోష్, సంగాయిపేట బూత్ అధ్యక్షులు ఆకుల ఆంజనేయులు, రంగంపేట బూతు అధ్యక్షులు పోచందర్ , సీతారాం తాండ బూత్ అధ్యక్షులు,మలవత్ అంజి. వరిగుంతం బూత్ అధ్యక్షులు అరుణ్, అంశానిపల్లి బూత్ అధ్యక్షులు వడపల్లి రామకృష్ణ , రాంపూర్ భూత అధ్యక్షులు ఆకుల కృష్ణ ,మండల సీనియర్ నాయకులు రవి గౌడ్, ఏగొండ తదితరులుపాల్గొన్నారు.

# చేపల మార్కెట్ ఫుల్ .. చికెన్ మార్కెట్ నిల్..

- బర్డ్ ఫ్లూ వదంతులతో పెరిగిన చేపల కొనుగోళ్లు



**సంగారెడ్డి, ఫిబ్రవరి 16 ( సిరి న్యూస్ ):** సంగారెడ్డి పట్టణంలో ఆదివారం కావడంతో పట్టణ వాసులందరూ స్పెషల్ ఐటంగా తెచ్చుకునే చికెన్ మటన్ బదులుగా చేపల మార్కెట్‌కు క్యూ కట్టారు. అక్కడ ప్రజలు చికెన్ గురించి మాట్లాడడం కనిపించింది. బర్డ్ ఫ్లూ వదంతులు నేపథ్యంలో సంగారెడ్డి చేపల మార్కెట్‌కు భారీగా చేపలు కొనటానికి పట్టణ ప్రజలు స్థానిక గంజి మైదాన్‌లో గల మత్స్యశాఖ మార్కెట్లో చేపలు కొనుగోలు చేశారు. చికెన్ తినాలా వద్దా అనే విషయంపై ప్రభుత్వం ఇంకా పూర్తిస్థాయి సమాచారం ఇవ్వకపోయినా ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ప్రజలు కోరుతున్నారు. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో కోళ్లు వేల సంఖ్యలో చనిపోతున్న సంగతి తెలిసిందే. చేపలు తినడం వల్ల ఆరోగ్యానికి మంచిది. సైన్స్ కూడా చెబుతోంది... ప్రజలు కూడా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ఆరోగ్యకరమైనటువంటి ఆహారాన్ని ఎంచుకోవాలని కోళ్లకు బర్డ్ ఫ్లూ అని తెలిస్తేనే ఈరోజు చేపలు గుర్తుకొచ్చాయా.. ప్రతినిత్యం చేపలు తినడం వలన ఆరోగ్యానికి మంచిదని చెబుతున్నప్పటికీ, ప్రజలకు అందుబాటులో ఉండే తక్కువ రేట్ అయినా చికెన్ కు అలవాటు పడ్డారు.

ఒకసారిగా చికెన్ గురించి పలానా వ్యాధి అని తెలియగానే ప్రజలు భయభ్రాంతులకు గురి అయి అలవాట్లు మార్చుకుంటున్నారు. అయితే చేపలు మాత్రం రేటు ఎక్కువగా ఉం టుందని సామాన్యులకు చికెన్ అందుబా టులో ఉండే రేటు ఉంటుంది. కావున చికెన్ కు అలవాటు పడ్డామని కొందరు చెప్పుకోవడం వినిపించింది. ఏది ఏమైనాప్పటికీ చికెన్ సామాన్యుడి కడుపు కొట్టిందని చెప్పవచ్చు. ఇప్పటికైనా మేధావులు, ఆరోగ్య శాఖ ప్రభుత్వం, వీటిపై ప్రజల్లో అవగాహన తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజల వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# మేడాలమ్మ ఆలయానికి భక్తుల తాకిడి





**గుమ్మడిదల, ఫిబ్రవరి 16 సిరి న్యూస్:** దట్టమైన పచ్చని చెట్ల మధ్య శ్రీ మేడాలమ్మ తల్లి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గుమ్మడిదల మండల పరిధిలోని నల్లవల్లి అటవీ ప్రాంతంలో గల శ్రీ మేడాలమ్మ తల్లి 20 వార్షికోత్సవం సందర్భంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అమ్మవారి కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని జరిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలే కాకుండా రాష్ట్ర రాజధాని నుండి అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు సంజీవరెడ్డి, చిమ్ముల మైపాల్ రెడ్డి, గుమ్మడిదల ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు కాశ బోయిన అంజనేయులు, గాండ్ల బిక్షపతి, బండాల అనిల్, జిన్నా శంకర్, ఆకుల బిక్షపతి పాల్గొన్నారు.

- వార్షికోత్సవాలకు భారీగా తరలివచ్చిన భక్తులు



# సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలి



**రామాయంపేట, ఫిబ్రవరి 16 (సిరి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణన సర్వేను ఈనెల 16 నుండి 28 వరకు నిర్వహించిన తలపెట్టిన కుల గణనణలో గతంలో సర్వేలో పాల్గొనని కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం మరొక అవకాశం కల్పించినందుకు తాము స్వాగతిస్తున్నట్లు మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మెట్టు గంగారం తెలిపారు.కావున కులగణనలో పాల్గొనని కుటుంబాలు ఇప్పుడైనా ఈ సర్వేలో పాల్గొని మీ కుటుంబాల సమాచారం ఇచ్చి బీసీ సమాజానికి సరియైన బీసీ లెక్కలు రావడానికి ప్రతి బీసీ బిడ్డ సహకరించాలని తెలిపారు.కులగణనలో పాల్గొనని కుటుంబాలకు సమయం లేకుండా ఉన్నవాళ్లు టోల్ ఫ్రీ నెంబర్ కూడా ఇచ్చారు.దాన్ని దృష్టిలో పెట్టుకొని ఆ నెంబర్ ద్వారా ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

# వ్యక్తి మిస్సింగ్.. కేసు నమోదు



**శివంపేట్ ఫిబ్రవరి 16 (సిరి న్యూస్ ):** ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన ఘటన శివంపేట మండలంలో చోటుచేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తాళ్లపల్లి గడ్డ తాండకు చెందిన రాంచంద్ర ఈనెల 11వ తేదీ నుంచి కనిపించకుండా పోయారు. బంధువుల వద్ద ఎక్కడ వెతికినా ఆచూకీ లభించకపోవడంతో ఆదివారం ఆయన భార్య ధనావత్ విజయ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సకాలంలో ఆస్తి పన్నులు చెల్లించాలి



- బొల్లారం అభివృద్ధికి సహకరించండి.
- మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి

**ఐడిఏ బొల్లారం, ఫిబ్రవరి 16 సిరి న్యూస్:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ అభివృద్ధికి సకాలంలో పన్నులు చెల్లించి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి కోరారు. ఆదివారం నాడు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బందిని విభజించి పన్నులు వసూళ్లకు పంపించడం జరిగిందని బొల్లారం పారిశ్రామిక వాడలోని జిన్నెక్స్ లేబరేటరీస్ పరిశ్రమ ప్రతినిధి, ఇండస్ట్రియల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రాయుడు 172000 రూపాయలు చెక్కు మున్సిపల్ ఆర్ ఓ నర్సింలు కి అందజేశారు. కమిషనర్ మాట్లాడుతూ జీన్నేక్స్ లేబరేటరీస్ పరిశ్రమను స్ఫూర్తిగా తీసుకొని మిగతా పారిశ్రామిక యాజమాన్యాలు సకాలంలోనే పన్నులు చెల్లించే విధంగా కృషి చేయాలని మీడియా పరంగా తెలియజేశారు. ప్రతి ఒక్కరూ అపరాధ రుసుములకు తావు లేకుండా పన్నులు చెల్లిస్తే చాలా మంచిదని సూచించారు.

# తోటి మిత్రుడి కుటుంబానికి పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం



**చౌటకూర్,ఫిబ్రవరి 16 సిరి న్యూస్ :** సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల పరిధిలోని శివంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1997/98 ఎస్ఎస్సి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు తమ మిత్రుడు ఆనాటి తోటి విద్యార్థి అయిన ఎండి నయుం అకస్మాత్తుగా మరణించడంతో వాళ్ల కుటుంబానికి ఎంతో కొంత ఆర్థిక సాయం అందించాలని ఆదివారం పూర్వ విద్యార్థులందరూ వెళ్లి వాళ్ళ కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి 36వేల రూపాయలు, 50 కేజీల బియ్యాన్ని నయుం యొక్క కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.

# విహారయాత్రకు వెళ్లిన వెల్దుర్తి జడ్పిహెచ్ఎస్ విద్యార్థులు




**వెల్దుర్తి ఫిబ్రవరి 16 సిరి న్యూస్ :** వెల్దుర్తి ఉన్నత పాఠశాల విద్యార్థులు 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు గల విద్యార్థులు ఆదివారం విహారయాత్ర కోసం తరలి వెళ్లారు. ప్రభుత్వ ఖర్చులతో ఈ విహారయాత్ర జరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తెలిపారు వరంగల్ నగరంలో గల వెయ్యి స్తంభాల గుడి తో పాటు ఇతర సందర్శన స్థలాలను చూపెడతారని హెచ్ఓడి సాంబయ్య చెప్పారు. ఈ యాత్ర వల్ల విద్యార్థుల్లో విజ్ఞానం పెంపొందుతుందని చెప్పారు. ఈ విహారయాత్రలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**రామాయంపేట ఫిబ్రవరి 16 (సిరి న్యూస్) :** రామాయంపేట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల 1999-2000 సంవత్సరం విద్యార్థులు ఆదివారం రోజు రామాయంపేట పట్టణంలో మెదక్ రోడ్ లో ఉన్న శ్రీకర ఫంక్షన్ హల్ నందు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. పదవ తరగతి పూర్తి చేసుకుని 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ యొక్క ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి తమకు విద్య బోధన అందించిన ఉపాధ్యాయులు బాలకిషన్,బలరాం రెడ్డి,సుధాకర్, రవీందర్, భూపాల్ రెడ్డి,వెంకటమ్మ మరియు రాధికలు హాజరయ్యారు.ఈ సందర్భంగా బాలుర పాఠశాల విద్యార్థులు మాట్లాడుతూ గతంలో పాఠశాలలో జరిగిన జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.